ప్రజాశక్తి
శుక్రవారం 01 మార్చి 2024 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా







డిస్నీల్యాండ్ స్థలం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం, సిపిఐ నేతలు

డిస్నీల్యాండ్ స్థలంలో కబేళా వద్దు... పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలి...

స్థానికుల ధర్నాలో సిపిఎం, సిపిఐ నేతలు

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : విజయవాడ వాంబే కాలనీ డిస్నీల్యాండ్‌లో పేదల నివాసాల మధ్య కబేళా ఏర్పాటు అమానుషమని సిపిఎం, సిపిఐ నాయకులు అన్నారు. ప్రజల ఆరోగ్యాలు ప్రాణాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. 57 ఎకారల డిస్నీల్యాండ్ స్థలాన్ని కబేళా పేరుతో బడా కంపెనీలకు ప్రభుత్వం కట్టబెట్టడాన్ని నిరసిస్తూ, ఆ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యాన స్థానికులు ధర్నా నిర్వహించారు. డిస్నీల్యాండ్ స్థలం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నేతలు మాట్లాడుతూ లీజు పరిమితి పూర్తయిందన నగరపాలక సంస్థ ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకుందన్నారు. అయితే ఈ స్థలంలో మాంసం ఎగుమతి కోసం పశువులను వధించడానికి కబేళా ఏర్పాటు చేసే నిమిత్తం బడా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో నగరపాలక సంస్థలో అధికార వైసిపి ఏకపక్షంగా తీర్మానించిందన్నారు. ఈతీర్మానంలో శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, నగర మేయర్ భాగ్యలక్ష్మి, వైసిపి కార్పొరేటర్లు భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. కౌన్సిల్లో సిపిఎం నిరసన వ్యక్తం చేసినా ఏకపక్షంగా కబేళా ఏర్పాటు తీర్మానాన్ని ఆమోదించారని తెలిపారు. కబేళా ఏర్పాటు చేస్తే స్థానికంగా తీవ్రమైన దుర్గంధం ఏర్పడుతుందని, ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, స్థానికులు నివసించే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. ఈ తీర్మానాన్ని రద్దు చేయాలని, కబేళా ఏర్పాట్లు నిలిపివేయాలని స్థానికులు కోరుతున్నా అధికార వైసిపి ప్రజాప్రతినిధుల్లో స్పందన లేదని విమర్శించారు. మరోవైపు జగనన్న కాలనీల పేరుతో పేదలకు 30, నుండి 40 కిలోమీటర్ల దూరంలో ఇళ్ల స్థలాలు కేటాయించారని, లబ్ధిదారులకు ఇప్పటి వరకు స్థలాలు చూపలేదని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదని అన్నారు. రాజధాని అమరావతిలో లిటిగేషన్లో ఉన్న రైతుల భూములను ఇస్తున్నామని ఆశలు పెట్టారని, చివరికి మొండి చేయి చూపారని (మిగతా 6లో)

టిడిపి అసంతృప్తులకు వైసిపి గాలం

- మాజీ మంత్రి మండలితో టచ్‌లో నేతలు ?
- వంగవీటి రాధాకృష్ణతో చర్చలు !
- వైసిపి గన్నవరం అభ్యర్థిగా పరిశీలనలో ముద్దరబోయిన !!
- పెనమలూరు టిడిపి అభ్యర్థిగా ఆదిశేషగిరిరావు కుమారుడు !!!



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

సార్వత్రిక ఎన్నికలకు ముందు రాజకీయ ముఖచిత్రం రోజుకో రకంగా మారుతోంది. కృష్ణాజిల్లాలోని టిడిపి అసంతృప్తులకు వైసిపి గాలం వేస్తోందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనికితోడు వైసిపి గన్నవరం, టిడిపి పెనమలూరు అభ్యర్థుల మార్పు కూడా జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. మాజీ మంత్రి, మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు, మాజీ ఎంఎల్‌ఎ వంగవీటి రాధాకృష్ణకు ఇటీవల టిడిపి, జనసేన కూటమి విడుదల చేసిన తొలిజాబితాలో చోటు దక్కలేదు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలో పట్టున్న మండలి తన అసంతృప్తిని బహిరంగగానే వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని టిడిపి ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. కొందరు రాజకీయంగా బుద్ధప్రసాద్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని చెప్పగా, మరికొందరు టిడిపి-జనసేన కూటమితోనే ఉంటామని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా నారా లోకేష్ ఫోన్ చేసి ఎన్నికల అనంతరం బుద్ధప్రసాద్‌కు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పినట్లు చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడైన వెంకట్రామ్...తమను వైసిపి నేతలు సంప్రదించారని, అయితే తాము పార్టీ మారబోమని ప్రకటించామని చెప్పడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరోపక్క బుద్ధప్రసాద్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నారనే ప్రచారం సాగుతోంది. మరోవైపు వైసిపి బందరు ఎంపి అభ్యర్థిగా మాజీ ఎంఎల్‌ఎ వంగవీటి రాధాను రంగంలో దించేందుకు జిల్లాలోని అధికార పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌ఎలు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. దీనికి కొద్ది రోజులు ముందే జిల్లాకు చెందిన మరో ఎంఎల్‌ఎ...మాజీ ఎంపి బాడిగ రామకృష్ణను వైసిపిలోకి ఆహ్వానించినట్లు వార్తలు వచ్చాయి.

అవనిగడ్డలోనే సింహాద్రి రమేష్ బాబు !

వైసిపి మచిలీపట్నం పార్లమెంట్ ఇన్చార్జిగా అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబు పేరును అధిష్టానం ప్రకటించింది. అయితే ఇటీవల ఎంపి స్థానంలోపై పునరాలోచన చేస్తున్నట్లు తెలిసింది. వంగవీటి రాధా, బాడిగ రామకృష్ణ పేర్లను ఆ పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. ఈనేపథ్యంలో తిరిగి అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గంలోనే కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సింహాద్రి రమేష్‌బాబుకు సూచించినట్లు పార్టీ వర్గాలు (మిగతా 6లో)

నేడు పామర్రులో సిఎం పర్యటన

విద్యా దీవెన నిధుల విడుదలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం కష్ణాజిల్లా పామర్రులో పర్యటించనున్నారు. జగనన్న విద్యా దీవెన నిధులు విడుదల కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నేతత్వంలో అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. ఏర్పాట్లను కలెక్టర్‌తోపాటు ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్ కైలే అనిల్ కుమార్, ఉన్నత విద్య చైర్మన్ హేమచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆవుల సాంబశివారెడ్డి, జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అజ్మీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ సమీక్షించారు.



నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- కృష్ణాలో 59 కేంద్రాలు, 38,773 మంది విద్యార్థులు
- ఎన్‌టిఆర్ జిల్లాలో 99 కేంద్రాలు, 75,576 మంది

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, ఎడ్యుకేషన్ (విజయవాడ)

ఇంటర్మీడియట్ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షల నిర్వహణకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈనెల 20వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ప్రతి రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 1, 4, 6, 9, 12, 14, 16, 19 తేదీల్లో మొదటి సంవత్సరం పరీక్షలు, మార్చి 2, 5, 7, 11, 13, 15, 18, 20 తేదీల్లో ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరగనున్నాయి. ఈ పరీక్షలకుగాను కృష్ణాజిల్లాలో 59 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పరీక్ష కేంద్రానికి ఒక్కొక్కరు చొప్పున 59 మంది సూపరింటెండెంట్లు, 59 మంది డిపార్టుమెంట్ ఆఫీసర్లను నియమించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. జిల్లాలో మొత్తం 38,773 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో మొదటి సంవత్సరం విద్యార్థులు 20,123 మంది, రెండో సంవత్సరం విద్యార్థులు 18,650 మంది ఉన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 99 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌కు కలిపి ఎన్‌టిఆర్ జిల్లావ్యాప్తంగా 75,576 మంది పరీక్షలు రాయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 17 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటుచేశారు. పరీక్షా కేంద్రాలకు ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్టుమెంట్ ఆఫీసర్‌తోపాటు ఎంపికచేసిన ఐదుగురు సిబ్బంది ఉంటారు. హాల్‌టికెట్లు, ఇతర వివరాలకు 7075 136 947 ఫోన్ ద్వారా సంప్రదించాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు సూచించారు. పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకోవాలని, ఆలస్యమైతే పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని అధికారులు ప్రకటించారు. పరీక్షా కేంద్రాల్లోకి క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌లు తీసుకువెళ్లడానికి అనుమతించరు. పరీక్షా కేంద్రాలను సిసి కెమేరాలతో పర్యవేక్షించే విధంగా ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. పరీక్షాకేంద్రాలకు విద్యార్థులు సకాలంలో వెళ్లే విధంగా ఆర్‌టిసి వారు ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేశారు. ఎక్కడ మాస్‌కాపీయింగ్‌కు తావులేకుండా నిఘా ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల్లో అవకతవకలు జరిగితే ఈ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌లే బాధ్యత వహించాలి. జిల్లాలో మూడు స్క్వాడ్‌లు నిరంతరం పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తాయి. జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా హైపర్ కమిటీ, ఆర్‌ఐవో కన్వీనర్‌గా డిఈసి (డిస్ట్రిక్ ఎగ్జామినినేషన్) కమిటీలు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షిస్తాయి.



రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: నియోజకవర్గంలో దాదాపు వంద శాతం రహదారులను వైసిపి ప్రభుత్వంలో అభివద్ధి పరచడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు నుండి వత్సవాయి మండలం వేమవరం వరకు 1.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన రహదారులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్లు, డొంక రోడ్లు లను కోట్లాది రూపాయలతో నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. కొన్ని డొంక రోడ్లులను పూర్తిగా అభివద్ధి చేశి జాతీయ రహదారులకు అనుసంధానం చేయడం జరిగిందన్నారు.



ప్రభుత్వాసుపత్రి సందర్శన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిని గురువారం కాయకల్ప్ అసెస్మెంట్ ప్రతినిధులు పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో వైద్య సేవలు, నాణ్యత ప్రమాణాలు, పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యం, పర్యావరణం ఇతర అంశాలను పరిశీలించి, నమోదు చేసుకుని ప్రభుత్వానికి అందజేయనున్నట్లు కయకల్ప్ అసెస్మెంట్ రాష్ట్ర కన్సల్టెంట్ డాక్టర్ జోషా అభిషేక్, కన్సలెంట్ సురేష్, జిల్లా క్వాలిటీ కంట్రోల్ నిపుణురాలు షీబా తెలిపారు. సామాజిక అరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అల్ల హరీష్ వారికి వివరాలు అందజేశారు.



జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



ప్రజాశక్తి-వన్‌టౌన్ : పంజా సెంటర్లో టీ పాయింట్ వద్ద 54, 55 డివిజన్ జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్, డివిజన్ నాయకులు సోమీ గోవింద్, టిడిపి నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

పెన్నులు, ప్యాడ్లు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని టిఎన్‌టియుసి కార్యదర్శి మాడుగుల సురేష్ అన్నారు. మండలంలోని మక్కపేట గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్సిల్లు, పెన్నులు, చాక్లెట్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.



మలబార్ సేవల విస్తరణకు ప్రణాళిక

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స సంస్థ మార్చి నెలాఖరు నాటికి 10 షోరూమ్‌లను విస్తరించేందుకు ప్రణాళికను సిద్దం చేసినట్లు మలబార్ సంస్థ చైర్మన్ ఎం.పి. అహ్మద్ అన్నారు. ఎం.జి.రోడ్డులని మలబార్ షోరూమ్ నందు గురువారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల చివరి వరకు షోరూమ్‌ల సంఖ్యను 350 కి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందులో భాగంగానే పది కొత్త షోరూమ్‌లను ప్రారంభిస్తున్నామని ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు ప్రధాన పట్టణాలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొత్త షోరూమ్‌ల ప్రారంభంతో మలబార్ సంస్థ నెంబన్ వన్ ఆభరణాల రంగంలో ఉంటుందని తెలియచేశారు. కొత్త షోరూమ్‌లు ప్రారంభం ద్వారా రానున్న మూడేళ్లలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు.

మహిళా సాధికారతే లక్ష్యం : మేయర్

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి గురువారం ఉదయం పశ్చిమ నియోజకవర్గ పరిధి లో గల 120 సచివాలయం హరిజవాడ విఎంసి కమ్యూనిటీ హాల్, భవానిపురం నందు విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం పరిధిలో గల 40 మరియు 41వ డివిజన్ల మహిళలకు బ్యాచ్ కు 30 మంది చొప్పున రెండు డివిజన్లకు రెండు బ్యాచ్లకు కుట్టు మిషన్లో శిక్షణ ఇవ్వటమే కాకుండా కుట్టడంలో నైపుణ్యతను పెంచుకొని తద్వారా స్వయం శక్తితో ఉపాధి పొందే అవకాశం ఖచ్చితంగా ఉంటుందని. తద్వారా మహిళా సాధికారత ఖచ్చితంగా సాధిస్తామని అన్నారు. మార్చ్ ఒకటి నుండి మొదలవుతున్న కుట్టు మిషన్ లో శిక్షణ కార్యక్రమం మూడు నెలల వరకు జరుగుతుందని ఆ మూడు నెలల్లో మహిళలు చక్కగా కుట్టడంలో నైపుణ్యతను ఖచ్చితంగా సాధిస్తారని, ఇక్కడున్న ప్రతి ఒక్క మహిళ కుట్టడం ద్వారా ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి దఢ సంకల్పంతో మహిళా అభివద్ధికి ధ్యేయం గా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క మహిళ ఆర్థికంగా స్థిరపడాలని ఉద్దేశంతో సంక్షేమ పథకాలైన జగనన్న చేయూత, అమ్మ ఒడి మరియు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలతో మహిళా సాధికారతను సాధిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయ రెడ్డి, 41వ డివిజన్ కార్పొరేటర్ మొహమద్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేయర్

వెంకటనారాయణకు సత్కారం

ప్రజాశక్తి-వత్సవాయి: ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, వారి చేసిన సేవలు ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతాయని టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. మండలంలోని మక్కపేట ఎన్‌కెఆర్ ఫంక్షన్ హాల్లో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లో పని చేసిన చిల్లకల్లు గ్రామానికి చెందిన జట్ల వెంకటనారాయణ ఉద్యోగ విరమణ సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా వెంకటనారాయణ, సీతామహాలక్ష్మిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి జయచంద్ర గాంధీ, ఎండిఓ చైతన్య భరత్ రాజ్, ఎంపిపీ కొలుసు రమాదేవి, జగ్గయ్యపేట ఎంపీడీవో రమేష్ బాబు, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి, వత్సవాయి గ్రామ సర్పంచి సీతమ్మ, ముల్లంగి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



సత్యనారాయణ దంపతులను సత్కరిస్తున్న శ్రీరాం రాజగోపాల్

నాలుగో రోజుకు దుర్గా సౌందర్యలహరీ శతావధానం

ప్రజాశక్తి-వన్‌టౌన్ : కనకదుర్గ దేవస్థానం ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతున్న శ్రీ దుర్గా సౌందర్యలహరీ శతావధానం కార్యక్రమం గురువారం నాలుగో రోజుకు చేరింది. ఉదయం 9 గంటలకు దేవస్థానం నాదస్వర విద్వాంసుల కచేరి అనంతరం వేదపాఠశాల విద్యార్థుల వేదపఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి కె. ఎస్.రామారావు పాల్గొన్నారు.

మినీ జాబ్ మేళాలో 12 మంది ఎంపిక



ప్రజాశక్తి-కంకిపాడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కృష్ణాజిల్లా పెనమలూరు మండలం పోరంకిలోని హ్యాపీ మిన్డ్స్ ట్రైనింగ్ సెంటర్‌లో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మినీ జాబ్ మేళాలో ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో గల వివిధ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం 31 మంది అభ్యర్థులు హాజరు కాగా, 12 మంది ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా నియామక అధికారి తుర్లపాటి మధు, స్కిల్ కాలేజ్ కో-ఆర్డినేటర్ ఎమ్.శంకర్, కంపెనీ పాల్గొన్నారు.



జనసేన నాయకుడు గయాసుద్దీన్ అరెస్ట్, విడుదల

ప్రజాశక్తి-భవానీపురం : తన ప్రజా రథయాత్ర ద్వారా ప్రజలను కలిసేందుకు సంసిద్ధులవుతున్న జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా)ను పోలీసులు అరెస్టు చేశారు. ముందస్తు అనుమతి తీసుకోనందున గురువారం భవానీపురంలోని గయాసుద్దీన్ కార్యాలయం వద్ద భవానీపురం సిఐ కష్ణ తన సిబ్బందితో ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొద్దిసేపటి తర్వాత ఆయనను విడుదల చేశారు.

సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

తుఫాన్ కాలనీ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా సీసీ రోడ్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని జిల్లా సీనియర్ నాయకులు, వూట్ల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ నాగమణి దృష్టికి ఆ ప్రాంత వాసులు తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన వారు ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుకు తెలియజేయగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వార నాలుగు సీసీ రోడ్లు లకు నిధులు మంజూరు చేయించారు. నిర్మాణం పూర్తి అయ్యిన పనులను గురువారం ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ నాగమణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ్మిసెట్టి సోమయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు నల్లపునేని వెంకట నారాయణ, మండల ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ దేరంగుల శ్రీను, గడ్డాటి వెంకటరత్నం పాల్గొన్నారు.

ఇతర కార్యక్రమాల నిర్వహణపై యుటిఎఫ్ అభ్యంతరం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఎన్‌టిఆర్ జిల్లా విద్యా శాఖ అధికారిక కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సంఘాల కార్యక్రమాలు అనుమతించడంపై యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య ఒక ప్రకటనలో అభ్యంతరం వ్యక్తం చేశారు. 2024 పబ్లిక్ పరీక్షలకు సంబంధించి సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో ఒక సంఘానికి సంబంధించిన బుక్‌లెట్ ఆవిష్కరించారని తెలిపారు. పరీక్షా కేంద్రాల సిఎస్‌లు, అధికారుల అవగాహనా కార్యక్రమంలో జిల్లా అందరి ఉపాధ్యాయుల సమక్షంలో ఒక సంఘానికి చెందిన బుక్‌లెట్ ఆవిష్కరించడం పట్ల, ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న పరీక్షల సమావేశాన్ని అటంకపరచడం సరికాదని పేర్కొన్నారు. దీనిపై రీజనల్ జాయింట్ డైరెక్టర్ కాకినాడ వారికి, అలాగే జిల్లా విద్యా శాఖ అధికారికి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో కూడా పలు సార్లు జిల్లా విద్యా శాఖ నిర్వహించే కార్యక్రమంలో సదరు ఉపాధ్యాయ సంఘం కార్యక్రమాలు అధికారికంగా అనుమతించకుండా ఉండాలని చెప్పినట్లు తెలిపారు. అయినా జిల్లా విద్యా శాఖ అధికారులు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ అదే పనిగా అనుమతిస్తున్నారని తెలిపారు. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

ఫోన్ పే సరికొత్త ప్రయోగం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: సెలబ్రిటీ వాయిస్ ఫీచర్ కోసం తెలుగు హీరో మహేష్‌బాబును ఎంపిక చేసినట్లు ఫోన్ పే మర్చంట్ విభాగం చీఫ్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని ఓ హోటల్‌లో ఫోన్ పే సంస్థ ప్రతినిధుల సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్‌బాబు విభిన్న స్వరంలో కస్టమర్ పేమెంట్లను ధృవీకరించడానికి ఫోన్ పే స్మార్ట్ స్పీకర్‌లను అనుమతిస్తుందన్నారను. ఈకొత్త విలక్షణమైన ఆఫర్‌ను వినియోగదారుల కోసం అందిస్తున్నామని తెలిపారు. పేమెంట్ ధృవీకరణ కోసం ఒకొక్క ప్రాంతం దాని ప్రత్యేక భాషా అవసరాలను కలిగి ఉందని తెలిపారు. సెలబ్రిటీలను ఎంచుకోవడం ద్వారా వారి వాయిస్ అందరికీ ఇష్టపడేదిగా ఉంటుందని కష్టమర్ల సేవలు కూడా మరింత త్వరగా చేసుకోవచ్చని తెలిపారు.

ఆలయాల కలశ ప్రతిష్ట

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరంలో 2016 కృష్ణా పుష్కరాల సమయంలో తొలగించిన ఆలయాలను రాష్ట్ర ప్రభుత్వం పునః నిర్మాణం చేసిన సందర్భంగా గురువారం ఉదయం 11.24 గంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యన్నారాయణ దంపతులు కలశ ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, అర్చక స్వాముల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్య పాల్గొన్నారు. దేవదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి కె.ఎస్. రామారావు పాల్గొన్నారు.



పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గీతాబాయి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఈ నెల 3 వ తేదీన జరిగే పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గీతాబాయి సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సమావేశ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గీతాబాయి అధ్యక్షతన ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు, ప్రోగ్రాం అధికారులకు ఒకరోజు పునఃశ్చరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో 1153 బూతులను, 62 మొబైల్ టీమ్లను, 23 ట్రాన్సిట్ బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలియో బూతు నందు విధిగా నలుగురు సిబ్బంది తో వారి పరిధిలో ఉన్న అర్హులైన ఐదు సంవత్సరముల పిల్లలందరి జాబితాను దగ్గర ఉంచుకొని మొదటి రోజు కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. మరుసటి రెండు రోజులు ఇంటింటి కార్యక్రమం ద్వారా వారి పరిధిలో ఇంకా ఎవరైనా మిగిలిపోయిన పిల్లలందరికీ కూడా నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సీతాకుమారి ,జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు పాల్గొన్నారు .


మాట్లాడుతున్న డాక్టర్ జి. గీతాబాయి


ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

ఆరోగ్యశ్రీతో ఆరోగ్య భద్రత : కొడాలి నాని

ప్రజాశక్తి - గుడివాడ(నందివాడ) : ఆరోగ్యశ్రీ ద్వారా రాష్ట్రంలోని 95శాతం ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) అన్నారు. నందివాడ మండలం తమిరిశ గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం సాయంత్రం పర్యటించారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, గ్రామ సెంటర్లో స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించి పర్యటన కొనసాగించారు. అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి రూ.20.80 లక్షల నిధులతో నిర్మించిన వైయస్సార్ ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ చికిత్సలు 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకమైనదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, ఎంపీపీ పెయ్యాల ఆదాం, సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి, ఎంపీటీసీ పిళ్ళా మాణిక్యం, గుడివాడ పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, తమిరిశ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు తప్పిట సలోమాన్ పాల్గొన్నారు.

భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-గన్నవరం : బుద్ధవరం గ్రామానికి చెందిన మాగంటి మురళి జిల్లా పరిషత్ స్కూల్ దావాజిగూడెం విద్యార్థుల సౌకర్యార్థం వంటసాల, భోజనశాల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఇచ్చారు. మురళి మాతృమూర్తి మాగంటి వాణమ్మ చేతుల మీదుగా ఎంపీపీ అనగాని రవి, జడ్పీటీసీ ఎలిజిబెత్ రాణి , మాజీ వైస్ ఎంపీపీ గొంది పరందామయ్య పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మెట్లపల్లి రాంబాబు, గుర్రం నరసయ్య , బడుగు మరియదాసు పాల్గొన్నారు.

ఘనంగా వీరమ్మ సిడిబండి ఉత్సవం



ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్లలో భాగంగా తిరునాళ్ళ పదకొండవవ రోజున జరిగే సిడి బండి ఉత్సవాన్ని పురస్కరించు కొని గురువారం తయారు చేసిన శిడిబండిని ముందుగా కరణం బజారు దగ్గర తొలిపూజలు నిర్వహించారు. అనంతరం డప్పువాయిద్యాలు, కొమ్ముబూరలు, మేళతాళాల మధ్య వీరమ్మతల్లికి జయ జయ ద్వానాలు చేస్తూ యువకులు ఉత్సాహంగా శిడిబండిని తాడుతోముందుకు లాగుతూ ఊరేగింపుగా అశేష భక్తజనంతో వస్తున్న శిడిబండికి దారిపొడవున భక్తులు పసుపు నీళు ్ళవారపోసి కర్పూర హారతులతో స్వాగతం పలికారు. భారీ ఊరేగింపుగా ఉయ్యూరు మెయిన్రోడ్ మీదుగా శిడిబండి అమ్మవారి ఉయ్యాలస్థంబాల వద్దకు చేరికోగానే ఉయ్యాలస్థంబాలకు ప్రదక్షణ పూర్వకం గా తిరిగి ప్రధాన ఆలయప్రాంగణానికి చేరుకుంది. మరోవైపు మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా అక్కడకు చేరుకున్న పెళ్ళికొడుకును శిడిబండికి కట్టినవెదురు బుట్టలో కూర్చోబెట్టి పెళ్ళికొడుకుతోఉన్న శిడిబండిని మూడుసార్లు అమ్మవారి ఆలయంచుట్టూ మూడుసార్లు ప్రదక్షణ చేశారు. శిడిబండిబుట్టలో ఉన్న పెళ్ళికొడుకు పైకి భక్తులు అరటికాయలు విస రడం ఆనవాయితి. శిడిబండిబుట్టలో పడిన అరటిపండుతమకు దొరికితే సంతానం లేని మహిళలకు అమ్మవారి దయతో సంతానంకలుగుతుందని కొందరి భక్తులనమ్మకం. ఆ అరటిపండ్లను దొరికిపుచ్చుకు నేందుకు కూడా భక్తులు పోటీపడ్డారు. గుడి ప్రదక్షణల అనంతరం శిడిబండిని ఆలయప్రాంగణంలో నిలిపారు. తిరునాళ్ళకు వచ్చే భక్తులు అమ్మవారి రథంగా భావిస్తూ భక్తిపూర్వకంగా పూజలు చేశారు.

బస్సు సౌకర్యం ఏర్పాటుకు వినతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు గుడ్లవల్లేరు నుండి కాలేజీ స్టూడెంట్స్కు ప్రత్యేక బస్సు ఏపీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. స్థానికంగా ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, అనే విద్యా సంస్థలు ఉన్నాయి. మచిలీపట్నం, పేడను, గుడివాడ, విజయవాడ, హనుమాన్ జంక్షన్, ముదినేపల్లి తదితర ప్రాంతం నుండి అనేకమంది విద్యార్థులు నిత్యం బస్సుల ద్వారా గుడ్లవల్లేరు చేరుకుంటారు. విద్యా సంస్థలన్నీ ఒకే సమయంలో ముగియడంతో ఒక్క సారిగా విద్యార్థులు బస్సుల కోసం ప్రధాన రహదారికి చేరుకుంటున్నారు. దీనితో బస్సులు ఆ సమయంలో తక్కువగా రావడం కొంతమంది డ్రైవర్లు బస్సు ఆపకుండానే వెళ్లిపోతున్నారు. ఒకవేళ ఆపినా విద్యార్థులు బస్సులో గుంపులుగా ఒకే సారి ఎక్కడందో ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున ఏపీఎస్ఆర్టీసీ అధికారులు పరిశీలించి గతంలో లాగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుచున్నారు.



అందే శ్రీరామ్ను కలిసిన మద్దాల

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అందే శ్రీరామ్ మూర్తిని అవనిగడ్డలోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గ స్పీక్పర్సన్ మద్దాల కోటేశ్వరమ్మ బుధవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే ఎన్నికలలో కలిసికట్టుగా కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలంటూ కోటేశ్వరమ్మకు శ్రీరామ్ మూర్తి సూచించారు. ఈ సందర్భంగా కోటేశ్వరమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు, వర్మ వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గన్నవరం : తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థికి కేవీఆర్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కేవీఆర్ ఇండోర్ స్టేడియం టీమ్ సభ్యులు వైద్య చికిత్సలకు రూ.27 వేలు ఆర్థిక సాయం చేసి సేవాభావం చాటుకున్నారు. గురువారం విద్యార్థి శ్రీకర్కు , ఆతని తల్లి లక్ష్మీమానసకు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేవీ. రమణ, కేవీఆర్. కిషోర్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న వెలగపూడి శ్రీకర్ కొంత కాలంగా అంతు చిక్కని వ్యాధితో బాధపడుతున్నారని చెప్పారు. పలు ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించినప్పటికీ వ్యాధినిర్ధారణ కాకపోవడంతో తమిళనాడులోని వెల్లూరు ఆస్పత్రికి తీసుకువెళ్లాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. అయితే పేద కుటుంబానికి చెందిన శ్రీకర్ కుటుంబం వైద్యసాయం కోసం తమ అసోసియేషన్ను సంప్రదిం చినట్లు చెప్పారు. అసోసియేషన్ తో పాటు ఇండోర్ స్టేడియం టీమ్ సభ్యులు మానవత దక్పథంతో ముందుకువచ్చి విద్యార్థి వైద్య చికిత్సకు ఆర్థిక తోడ్పాటు అందించినట్లు తెలిపారు. టీమ్ సభ్యులు చందు, ఆలీ, సళీనికుమార్, భగవాన్, ఎస్పీ, జాన్, శ్రీను, రూప్, ప్రేమ్, వెంకి, చెన్నారావు, వ్యాయామోపాధ్యాయులు డి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థికి సాయం అందిస్తున్న దృశ్యం


మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు అందజేస్తున్న దృశ్యం

బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన హెచ్ఎం సస్పెన్షన్

ప్రజాశక్తి ఘంటసాల : బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా సస్పెండ్ చేశారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల ప్రధానోపాధ్యాయుడు బోలెం శ్రీనివాసరావు ఈ నెల 27వ తేదీ మధ్యాహ్న భోజన విరామ సమయంలో అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని ఇంటికి వెళ్లిన తర్వాత బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది. 28వ తేదీనా గ్రామపెద్దలు, తల్లిదం డ్రులు ప్రధానోపా ధ్యాయుడిని నిలదీయగా, బుకాయించేందుకు ప్రయత్నం చేసి దాడి చేసేందుకు యత్నించాడు. గ్రామస్థులు సముదాయించి ఎంఈవో-1 ఎన్ శివశంకర్ రావుకు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన కథనాలపై స్పందించి జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెర్తా సుల్తానా బుధవారం సాయంత్రం ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తగు విచారణ చేపట్టాలని మండల విద్యాశాఖాధికారులకు ఆదేశించారు. గురువారం ఎంఈవో-1 ఎన్ శివశంకర్ రావు, ఎంఈవో-2 ఎండి.మోమిన్ లు పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రులు, గ్రామస్థులను విచారించారు. స్టేట్ మెంట్ రికార్డు చేసుకుని జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఎంఈవో-1 ఎన్ శివశంకర్ రావు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగించాలి : తల్లిదండ్రుల డిమాండ్

బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన ప్రధానోపాధ్యాయుడిని ఉపాధ్యాయ వృత్తి నుంచి తొలగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. గురువారం విచారణకు విచ్చేసిన ఎంఈవోలు ఎన్. శివశంకర్, ఎండి.మోమిన్ లకు ఫిర్యాదును లిఖితపూర్వకంగా అందజేశారు. దీంతోపాటు గ్రామస్థులు కూడా మరో వినతిపత్రాన్ని విద్యాశాఖాధికారులకు అందజేశారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని కె.కొత్తపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని గురువారం పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నంకు పాల్పడిన విషయం మండలంలో కలకలం రేపింది ఒకానొక దశలో పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడి ఒత్తిడి వల్లే విద్యార్థి ఆత్మహత్యయత్నంకు పాల్పడిందని సోషల్ మీడియాలో పుకార్లు చక్కర్లు కొట్టాయి. పాఠశాలలో ఉపాధ్యాయుడు మందలిం చడంతో 9వ తరగతి చదువుతున్న అదే గ్రామానికి చెందిన విద్యార్థిని పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నం చేసుకుందని సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు గురువారం సాయంత్రం ఎంఈఓ విద్యాసాగర్ వివరణ ఇచ్చారు. విద్యార్థిని ఇంటి దగ్గర జరిగిన సంఘటన వల్లనే ఆత్మహత్యయత్నంకు పాల్పడిందని తెలిపారు. విద్యార్థులు ఒత్తిళ్లకు లోను కాకుండా విద్యను అభ్యసించాలని ఈ సందర్భంగా ఎంఈఓ విజ్ఞప్తి చేశారు.

ఈఓపిఆర్డికు సత్కారం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : తోట్లవల్లూరు మండల ఈవోపీఆర్డిగా సూరపనేని నవరత్నం గురువారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్తు కార్యాలయంలో ఆమెకు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఎంపీపీ ఏడుపుగంటి రాజామణి రాజామణి, జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి,సర్పంచి పెనుమత్స రాధిక, అన్ని గ్రామాల్లోని సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది నవరత్నాన్ని దుశ్యాలు వాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విధులు సక్రమంగా నిర్వర్తించి, విధి నిర్వహణలో శక్తివంతచన లేకుండా పనిచేశారని ఆమెను కొనియాడారు.

మిమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు సిఐటియు వినతి

ప్రజాశక్తి-విజయవాడ

మిమ్స్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ఆధ్వర్యాన గురువారం నగరంలోని కార్మిక శాఖ ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్‌సిహెచ్.సుప్రజ, కె.దుర్గారావు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.రాజు, బి.రూబెన్‌లతో కూడిన బృందం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ (డిసిఎల్) సిహెచ్.ఆశారాణికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. విజయనగరంలోని మిమ్స్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్‌లో పనిచేస్తున్న సుమారు 350 మంది ఉద్యోగులు ఏర్పాటు చేసుకున్న మిమ్స్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు)ను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఫిబ్రవరి 1 నుండి ఆ యూనియన్ ముఖ్య నాయకులను, కొంతమంది ఉద్యోగులను యాజమన్యాం అక్రమంగా విధుల నుండి ఆపివేసిందని, దీంతో అనివార్యంగా ఉద్యోగులంతా సమ్మెకు పూనుకున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. 2020 అక్టోబర్ నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం ప్రకటించిన ఏడు డిఏలను యాజమాన్యం చెల్లించలేదని, 2019, 2021, 2023లలో జరగాల్సిన 3 వేతన ఒప్పందాలను ఎగ్గొట్టిందని పేర్కొన్నారు. అంతేకాకుండా వేతన ఒప్పందం చేయాలని, సమస్యలు పరిష్కరించాలని కోరిన వారిని బదిలీ లేదా సస్పెండ్ చేయడం, గేట్ వద్దే ఆపేయడం వంటి కక్ష సాధింపులకు పాలపడుతోందని, జనవరి జీతం ఇప్పటి వరకు చెల్లించలేదని పేర్కొన్నారు. కరోనా సమయం నుండి స్తబ్దుగా ఉన్న యూనియన్‌ను సిఐటియు నేతృత్వంలో పునరుద్ధరించుకోవడంతో సహించలేని యాజమాన్యం అక్రమ తొలగింపులకు పూనుకోవటమే కాక ఉద్యోగులను భయాందోళనలకు గురిచేస్తోందని పేర్కొన్నారు. యూనియన్‌పైన, నాయకులపైనా అవాస్తవాలను ప్రచారం చేస్తోందని వివరించారు. యాజమాన్యం కక్ష సాధింపు చర్యలు మానుకుని ఇప్పటికైనా ఉద్యోగులను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని మిమ్స్ ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నేతలు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్ తదితరులు

డిపో మేనేజర్ వైఖరిపై నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జగ్గయ్యపేట డిపో మేనేజర్ మొండివైఖరికి నిరసనగా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేస్తున్న టిఐ-3ని తొలగించాలని, అక్రమ ఒడిలు రద్దు చేయాలని, పల్లెవెలుగు సర్వీసుల టైమింగ్స్ మార్చాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగుల పట్ల డిపో మేనేజర్ మొండివైఖరి విడనాడాలని నాయకులు డిమాండ్ చేశారు. ధర్నాలో ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసరావు, డిపో అధ్యక్షులు కళ్యాణం కృష్ణారావు, రీజనల్ నాయకులు ఎస్‌కె ఇమామ్, డిపో కార్యదర్శి ఎ.ఆనంద్, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి జె సాంబశివరావు, ఎస్‌కె జిలానీ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నందిగామ: నరసింహారావుపాలెం గ్రామంలోని అగస్త్య పీఠంలో నూతనంగా నిర్మించనున్న లలితా దేవి పంచాయతన అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్సీకి స్థానిక పిఠాధిపతి సుగుణానంద స్వామీజీ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు.

వీల్ చైర్ పంపిణీ

ప్రజాశక్తి-చందర్లపాడు: మండలంలోని కాసరబాద గ్రామంలో బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ విశాఖపట్నం డైరెక్టర్ పీడీ సుందరరావు పిలుపుమేరకు ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో బిఒయుఐ అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ పి.వి.రత్నం చేతుల మీదుగా వికలాంగుడు యలగాల గోపికి వీల్ చైర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదామ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇవిఎంలపై అవగాహన


ప్రజాశక్తి-తిరువూరు: తిరువూరు మండలం ఎర్రమాడు రైతు భరోసా కేంద్రంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం (ఇవిఎం)లపై అధికారులు ప్రజలకు గురువారం అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ పాల్గొని ఎన్నికల్లో నేరాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.

యాక్ట్ ఫైబర్ నెట్ యాప్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బ్రాడ్ బాండ్ డిజిటల్ సేవల రంగంలో ఎసిటి ఫైబర్ నెట్ సంస్థ సరికొత్తగా యాక్ట్ ఫైబర్ నెట్ సూపర్ యాప్‌ను ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ ఆఫీసర్ రవి కార్తీక్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో యాక్ట్ ఫైబర్ నెట్ వినియోగదారులతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వినియోగదారుల సమయాన్ని గౌరవించడంతో పాటు ఇంటర్నెట్ సంబంధిత పరిష్కారాల కోసం సరికొత్తగా యాప్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈయాప్ అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఫ్రాంప్ట్, యూజర్ ఫ్రెండ్లీ, సులభంగా యాక్సెస్ చేసే విధంగా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు సరికొత్త మార్పులు చేస్తూ వినియోగదారులకు సేవలను అందించడంలో అగ్రభాగాన ఉన్నట్లు తెలిపారు.

మోటివేషన్ ట్రైనర్‌గా ఆదినారాయణ

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం గ్రామానికి చెందిన పెదగమళ్ల ఆదినారాయణ (ఆర్ఎంపి) మోటివేషనల్ ట్రైనర్‌గా అర్హత పొంది ధ్రువపత్రాన్ని అందుకున్నారు. ఆదినారాయణ ఇంపాక్ట్ ఫౌండేషన్ (సికింద్రాబాద్) ఆధ్వర్యంలో 40 రోజుల పాటు ఆన్లైన్ ద్వారా శిక్షణ పొందారు. అనంతరం ప్రత్యక్షంగా సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ 3 స్టార్ హోటల్లో శిక్షణ పొందిన నారాయణ ప్రతిభను గుర్తించి, మోటివేషనల్ ట్రైనర్‌గా అర్హత పత్రాన్ని (సర్టిఫికెట్)ను అందజేశారు. ఇంపాక్ట్ సంస్థకు చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ్ నుంచి ద్రవపత్రం అందుకున్న ఆదినారాయణ ఇకనుండి పాఠశాల విద్యార్థులు తదితరులకు మోటివేషన్ ట్రైనర్గా సేవలు అందించనున్నారు.



సిద్ధార్థ మహిళా కళాశాల జట్టు విజయం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ కాకాని వెంకటరత్నం కళాశాలలో కృష్ణా యూనివర్సిటీ ఇంటర్ కాలేజ్ మహిళల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు గత రెండు రోజుల నుండి రసవత్తరంగా జరిగాయి. మొదటి స్థానం ప్రైజ్ సిద్ధార్థ మహిళా కళాశాల విజయవాడ, రెండో స్థానం వైవిఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరు, మూడో స్థానం వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నున్న, నాల్గో స్థానం కాకాని వెంకటరత్నం కళాశాల నందిగామ సాధించాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాయప్ప అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, కెవిఆర్ కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు వై బాబురావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగింది.





సిఎంతో కిరణ్‌కుమార్‌రెడ్డి

వైసిపి పరిశీలకుడిగా కిరణ్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-మైలవరం

వైసిపి మైలవరం నియోజకవర్గ పరిశీలకుడిగా మైలవరానికి చెందిన అప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి నియమితులయ్యారు. ఇటీవల సీఎం జగన్మోహన్‌రెడ్డిని విజయవాడలో కలిసి మైలవరం నియోజకవర్గంలో చేయాల్సిన కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందని, అనంతరం వైసిపి కేంద్ర కార్యాలయం నియామక పత్రాన్ని విడుదల చేసిందని కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

అక్రమ కట్టడంపై వినతి

ప్రజాశక్తి-నందిగామ: అంబారుపేట గ్రామంలో దేవినేని వెంకటరమణ కాలనీలో ఉన్న 73/1 సర్వే నెంబర్‌లోని ఐదు సెంట్లు ఖాళీ స్థలంలో అధికార పార్టీ చెందిన నాయకుడు అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని, ఈ అక్రమ నిర్మాణాన్ని ఆపివేయాలని అంబారుపేట టిడిపి నాయకులతో కలిసి నందిగామ మండల టిడిపి అధ్యక్షులు వీరంకి వీరాస్వామి నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐలపోగు ప్రశాంత్, మంచాల మాధవ్, సుండు వాసు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-మైలవరం: ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మైలవరంలో వివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, లిటిల్ ఫ్లవర్, ఎస్వీఆర్ జీఎన్ఆర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. శుక్రవారం ఆయా పరీక్ష సెంటర్లను చీఫ్ సూపరింటెండెంట్‌లు రాధాకృష్ణ, సుభాషిణి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 134, ఒకేషనల్ 97, సెకండ్ ఇయర్ జనరల్ 143, ఒకేషనల్ 98, లిటిల్ ఫ్లవర్‌లో ఫస్ట్ ఇయర్ 136, సెకండ్ ఇయర్ 108, ఎస్‌విఆర్‌జిఎన్‌ఆర్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ 146, సెకండ్ ఇయర్ 150 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని పేర్కొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట, చిల్లకల్లు గ్రామాలకు చెందిన పలువురు గురువారం టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి శ్రీరామ్ తాతయ్య, శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం ధనుంజయ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

భవన నిర్మాణ అనుమతులపై సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి-తిరువూరు: ప్లాన్ అప్రూవల్ లేని బిల్డింగ్స్ నిర్మాణాలకు అనుమతిస్తూ ఉన్న వాటికి నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారి నిలిపేస్తున్నారని టిడిపి కౌన్సిలర్ అబ్దుల్ హుసేన్ పేర్కొ న్నారు. తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గత్తం కస్తూరిభాయి అద్యక్షతన గురు వారం జరిగింది. ప్లాన్ అప్రూవల్ ఉన్నా వంద అడుగుల రోడ్డు లేదని బిల్డింగ్స్ నిర్మాణాలను ఆపుతూ నిబంధన లకు విరుద్ధంగా ఉన్న బిల్డింగ్స్ నిర్మాణాలకు అనుమతి ఎలా ఇస్తున్నారని హుసేన్ టౌన్ ప్లానింగ్ అధికార్ని ప్ర శ్నించారు. అనుమతి పొందిన లేఅవుట్ల లో నగర పం చాయతీకి ఇచ్చిన కమ్యూనిటీ స్థలాల వివరాలను తెల పాలని హుసేన్ తో పాటు అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్ ఎం.దుర్గారావు కోరారు. కొంతమంది లేఅవుట్ యజమానులు కమ్యూనిటీ స్థలాలు నగర పంచాయతీ కి ఇచ్చినట్లు చూపించి అనుకుంటున్నారని, కాబట్టి ఆ ఆ స్థలాలను కౌన్సిలర్లకు చూపించి వాటికి రక్షణ ఏర్పా టు చేయాలని వారు డిమాండ్ చేశారు. తప్పకుండా ఆ స్థలాలను చూపించి రక్షణ ఏర్పాటు చేస్తామని కమి షనర్ లోవరాజు తెలిపారు. భూగర్భ జలాలు అడుగం టిన దస్త్యా సమ్మర్ ప్లానింగ్ కింద మంచినీటి సరఫరా కానీ ఏరియాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడ మే కాకుండా పాడైపోయిన చేతి బోర్లను కూడా యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించాలని హుస్సేన్ అధికారులు కోరారు. అనంతరం ఎజెండాలోని అన్ని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.



భవన నిర్మాణాలపై ప్రశ్నిస్తున్న టిడిపి సభ్యుడు

అంకమ్మ తల్లి వార్షికోత్సవం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం

రెడ్డిగూడెం గ్రామంలోని అంకమ్మ తల్లి ఆలయ ఏడో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు కే విజయబాబు, నూజివీడు, మైలవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్తలు బర్మా ఫణిబాబు, అక్కల, రామ్మోహనరావు, ముప్పిడి నాగేశ్వరరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.

కొనసాగిన భవన నిర్మాణ కార్మికుల దీక్షలు


గుడివాడలో...

ప్రజాశక్తి-చల్లపల్లి : కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పామర్రు నియోజకవర్గ స్థాయిలో మొవ్వ మండల కేంద్రంలో దీక్షలలో భాగంగా గురువారం చివరి రోజు రిలే నిరాహార దీక్షలను ముళ్ళపూడి విల్సన్ ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వివిధ పథకాలు అమలు చేయాలని, మెమో నెంబరు 1214 ను రద్దు చేయాలని కోరారు. ఈ శిబిరంలో భవన నిర్మాణ కార్మికులు కాకి రాజశేఖర్, ఒడుగు గంగాధర్, సుబ్రమణ్యం, బాజీ, రాజు కొడాలి,కొడాలి శీను,కళ్యాణ్ దీక్షలో పాల్గొన్నారు. అంగన్వాడీ ఆశా కార్యకర్తలు సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షలు విరమింప చేశారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉయ్యూరులో లేబర్ ఆ ఫీసర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురవారం నిరసన దీక్ష చేపట్టారు. కార్మిక సంక్షేమ బోర్డును పునః ప్రాంభించి క్లైములు ఇవ్వాలని, అప రిష్కృతంగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు, సీఐటీయూ జిల్లా నాయకులు టి నరేశ్, బి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కార్మికులను నడిరోడ్లపై పడేసిన ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి అన్నారు. గుడివాడ ఆర్‌డివో కార్యాలయం ముందు నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికుల 2వ రోజు దీక్షలను ఆర్‌సిపి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, సిఐటియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేపానికొండ, ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ కార్యదర్శి బత్తుల నాగరాజు, ప్లంబర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, గుడివాడ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జేమ్స్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బాబ్జి, వర్ల వెంకటేశ్వరరావు, రత్తయ్య, చల్లా బాలాజీ, బండారి బాలాజీ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయరావు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో గురువారం భవన నిర్మాణ కార్మికులు రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ సందర్భంగా జయ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు 1214 మెమోదోరా రద్దు చేయడం దుర్మార్గం అన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి బూర సుబ్రమణ్యం మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పునరుద్ధరించి కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో కార్మికులు కార్మిక కుటుంబాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయాల్సి వస్తుందన్నారు.అలాగే పెండింగ్లో ఉన్న క్లైములు వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, వేంకన్న, చిట్టి అబ్బాయ్, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రధాన రహదారిపై చేపట్టిన రిలే దీక్షలు రెండవ రోజు గురువారం కూడా కొనసాగాయి. దీక్షలను భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అన్నపురెడ్డి నాగేశ్వరరావు, యాసం శ్రీనివాసరావు ప్రారంభించగా దీక్షలకు జనసేన పార్టీ నాయకులు గుడివాక శేషుబాబు దీక్ష శిబిరానికి వచ్చి వారికి సంఘీభావం తెలిపారు. ఆయనతోపాటు జనసేన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ దీక్షలో 15 మంది భవనిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు కొనసాగించాలని భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలకు నిరసనగా రెండు రోజులుగా పెడన బస్టాండ్ ఎదురుగా ఉన్న అంబేద్కర్ పార్కు వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం పెడన పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వారీష్ భాష, సభ్యులు వచ్చి వారి మద్దతు తెలియజేసి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ దీక్షలో గూడూరు మండలం భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మహమ్మద్ భాషా,పెడన మండల భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు ఎస్.కె మతిన్, రాజులపాటి కష్ణ, అబ్దుల్ అమీన్, కే వెంకటేశ్వరరావు, కే మావుళ్ళు, ఆర్ సూర్యనారాయణ, ఎండి భాష,అహ్మాద్ భాష,ఉయ్యూరు నాగేశ్వరరావు, ఎం సత్యనారాయణ, తదితరులు దీక్షలో పాల్గొన్నారు. సిఐటియు మండల కార్యదర్శి పంచల నరసింహారావు దీక్షా శిబిరాన్ని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు సంఘీభావం తెలిపారు.



అవనిగడ్డలో...


మొవ్వలో...



ఉయ్యూరులో...


పెడనలో...


మచిలీపట్నంలో..

ఈవీఎం గోదాం తనిఖీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గోదాము జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. ఈవీఎంలు భద్రపరచిన గోదాము వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీ, గోదాముకు వేయబడిన తాళాలు, వాటి సీళ్లు కలెక్టర్ పరిశీలించారు. గోదాముల వద్ద సీసీ కెమెరాలు పనిచేస్తున్నది లేనిది ఆరా తీశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, ఈవీఎం నోడల్ అధికారి/మార్కెటింగ్ ఏడి ఎల్. నిత్యానందం, బిజెపి, బీఎస్పీ, టిడిపి ప్రతినిధులు పంతం గజేంద్ర, ఎస్. బాలాజీ, బి. వంశీకష్ణ, కలెక్టరేట్ సమన్వయ విభాగం సూపర్నెంట్ దుర్గా కిషోర్ కలెక్టర్ వెంట ఉన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేత



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వివి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో జాతీయ సేవా పథకం వారి ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామం అనే కార్యక్రమాలను గత వారం రోజులుగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ లక్ష్మణరావు తెలిపారు. మండలంలోని చిత్రం గ్రామంలో సర్వే నిర్వహించి గ్రామాల్లో మౌలిక సదుపాయాలను తెలుసుకున్నారు. ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించి విద్యార్థులకు కొన్ని సరదా పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. పెరటి లో గల మొక్కలకు గల ఔషధ గుణాలను వివరించి వాటిఉపయోగాలను, వాటిని వాడటం వల్ల కలిగే లాభాలను పొందుపరిచిన కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలకు డిజిటల్ చెల్లింపులు, ఆన్లైన్ యాప్ గురించి వివిధ ఆరోగ్య పథకాల గురించి వివరించారు. గురువారం స్థానిక లక్ష్మీ నర్సింగ్ హోమ్ వద్ద డాక్టర్ యు వేణుగోపాలరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించి వైద్య పరీక్షలు చేసి అవసరానికి ఉపయోగపడే కొన్ని ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రతినిధి వివిల్ వినోద్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపిస్టు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలోని సమగ్ర శిక్షలో ఖాళీగా ఉన్న ఫిజియోథెరపిస్ట్ పోస్టులకు బ్యాచిలర్ ఆఫ్ ఫిజియో థెరపిస్ట్ (బిపిటి)/ మాస్టరు ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ (ఎంపిటి) కోర్సులు పూర్తి చేసిన అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతు న్నట్లు కృష్ణా జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ కే. రాములు నాయక్ తెలిపారు. కాబట్టి అర్హులైన అభ్యర్థులు 4 మార్చి 2024, సాయంత్రం 5.30గంటల లోపుగా అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, కృష్ణాజిల్లా, మచిలీపట్నం కార్యాలయంలో దరఖాస్తు లు సమర్పించాలని తెలియజేశారు.

సిఎం సభను విజయవంతం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా పామర్రులో జరగనున్న జగనన్న విద్యా దీవెన కార్యక్రమానికి మండల ప్రజలు, వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. మార్చి 1వ తేదీన జగనన్న విద్యా దీవెనకు పెదపారుపూడి మండలం నుంచి 100 బస్సులు, టాటా మ్యాజిక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


విక్టర్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు

- రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రతి మనిషి ఆరోగ్యంగా వుండాలి అంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండటం మంచిది అని, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో అను గ్రూప్ హాస్పిటల్స్ సౌజన్యం తో ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంప్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య సుందర కష్ణా, పరిశోధనా విభాగం సమన్వయకర్త డా ఎన్ ఉషా, చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్, అను గ్రూప్ హాస్పిటల్స్ వైద్యులు ప్రసంగించారు. తొలుత మెగా వైద్య శిబిరం ను ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు స్వరూపా, రవి, సేషా రెడ్డి, గోపి, కవిత, సుజయ్, శాంతి కపా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

దరఖాస్తుల గడువు పెంపు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యాలయం ఆరో, ఏడోవస్నాతకోత్సవం పురస్కరించుకుని ఒరిజినల్ డిగ్రీ కోసం దరఖాస్తు చేసుకునే వారికి మరికొంత సమయం ఇస్తున్నట్లు కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మాచారి తెలిపారు. ఎక్కువ మంది విద్యార్థులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ఆదేశించడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామన్నారు. మార్చి 11 వ తేది వరకు విద్యార్థులు తమ దరఖాస్తు లు విశ్వవిద్యాలయం లో నేరుగా గానీ, పోస్ట్ ద్వారా కూడా అందచేయవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్: మండల కేంద్రమైన బాపులపాడు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శంకుస్థాపన కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలోని ధర్మకోనేరు సమీపంలో నిర్దేశించిన స్థలంలో ఉదయం 10 గంటల 8 నిమిషాలకు వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఆగమ శాస్త్ర ప్రకారం శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని గ్రామస్తుల సమక్షంలో వేద పండితులు మురళీ కష్ణమాచార్యులు తన బందంతో కలిసి పూర్తి చేశారు. గ్రామంలో ఇప్పటివరకు శివాలయం లేకపోవడంతో శివాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, సుమారు కోటి రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు గూడవల్లి చిన్న కొల్లి వెంకటరావు, సుంకర సుభాష్ చంద్రబోస్, నండూరి సత్యవెంకటేశ్వర శర్మ పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి : మండలం పరిధిలోని పెదప్రోలు గ్రామంలో శ్రీ దుర్గా సమేత నాగమల్లేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం ధ్వజస్తంభం, నవగ్రహాల ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహెూత్సవములు నిర్వహించారు. వేద పండితులు అర్చకులు వేదమంత్రాలు నడుమ భక్తుల అశేష జయ జయ ద్వానాల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

18 సర్క్యూట్లలో టెంపుల్ టూరిజం

మంత్రి కొట్టు సత్యనారాయణ

ప్రజాశక్తి - విజయవాడ : ఆధ్యాత్మిక పర్యాటకానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక చర్యలతో నూతన శకానికి నాంది పలుకుతున్నామని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. విజయవాడలోని ఏపీ పర్యాటకాభివద్ధి సంస్థ డివిజన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన టెంపుల్ టూరిజం ప్యాకేజీలు, వాహనాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఏపీటీడీసీ ఏర్పాటు చేసిన వాహనాలను మంత్రి కొట్టు సత్యనారాయణ, శాసనసభ్యులు మల్లాది విష్ణు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల దర్శనం సులభతరం చేయటంలో భాగంగా ఒక రోజు, రెండు రోజుల ప్యాకేజీలను రూపొందించి ప్రస్తుతం 18 సర్క్యూట్లలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రముఖ దేవాలయాలైన తిరుమల, శ్రీశైలం, మహానంది, అహోబిలం, యాగంటి, శ్రీకాళహస్తి, అన్నవరం, సింహాచలం, అరసవల్లి, శ్రీకూర్మం, అమరావతి, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోట, పిఠాపురం తదితర ప్రసిద్ధ ఆలయాలను అనుసంధానం చేస్తూ 18 టూర్ ప్యాకేజీలను మొదటి విడతగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ఏఏఎల్ పద్మావతి, జనరల్ మేనేజర్ (ట్రాన్స్‌పోర్ట్) ఆర్.శశిధర్, డివిజనల్ మేనేజర్ పి.ఎన్. కష్ణ చైతన్య, అసిస్టెంట్ మేనేజర్ కె. శ్రీధర్, సెంట్రల్ రిజర్వేషన్ మేనేజర్ ఎం. సురేష్, ఏపీటీడీసీ అధికారులు పాల్గొన్నారు.


జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభిస్తున్న ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ



ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తిచేయండి : కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ నుండి గురువారం యంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా కో-ఆర్డినేటర్‌తో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఈ-కెవైసి (బయో మెట్రిక్) యాప్ డౌన్‌లోడ్ తదితర అంశాలపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఈ స్మార్ట్ కార్డులను వాలంటీర్ల ద్వారా ఈ-కేవైసీ ఆధారంగా పారదర్శకంగా, జవాబుదారీతనంతో పంపిణీ చేయాలన్నారు. ఈకార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం ఉందని, అవసరమైతే కొత్తవారిని కూడా జత చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య శ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జె.సుమన్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 5 లక్షల 82 వేల 423 ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు అందిన 4 లక్షల 11వేల 790 కార్డుల పంపిణీ పూర్తి చేసినట్లు చెప్పారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న 32 వేల 160 కార్డులలో 20 వేల వరకు ఇతర ప్రాంతాలకు వలస, డెత్‌కు చెందినవి ఉన్నాయని వివరించారు. ఈవీడియోకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్, యంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

నేటి నుండే నిత్యావసర సరుకుల పంపిణీ : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులకు సరఫరా చేసే నిత్యావసర సరుకుల పంపిణీని మార్చి ఒకటో తేదీ ఉదయం 7 గంటల నుండి ప్రారంభిస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ తెలిపారు. మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ (ఎండియు) ఆపరేటర్లు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం రేషన్ బియ్యం, పంచదార, గోధుమపిండి నిర్ణీత ధరలతో కార్డుదారుల ఇంటి వద్దనే పంపిణీ చేసేలా ఆదేశించామన్నారు. విటమిన్ ఏ, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12, ఐరన్ కలిపిన పోషక విలువలతో కూడిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నందున కార్డుదారులు ఆ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషక విలువల పోర్టిఫైడ్ బియ్యం, పంచదార, గోధుమ పిండిలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

ఇవిఎం గోడౌన్ తనిఖీ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : జిల్లాకు సంబంధించి ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను గురువారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన తనిఖీ చేశారు. లోపల భద్రపరిచిన ఆయా ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్‌లను, అక్కడి భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం యంత్రాలకు కల్పించిన భద్రత పట్ల కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఈవీఎం నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంట్ ఎం దుర్గ ప్రసాద్, పార్టీ ప్రతినిధులు ఆంజనేయ రెడ్డి, రామయ్య, వినోద్ కుమార్, పీవీ శ్రీహరి పాల్గొన్నారు.


గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

భవన నిర్మాణ కార్మికుల ధర్నా


ప్రజాశక్తి - విజయవాడ : భవన నిర్మాణ కార్మిక సంఘం దేశవ్యాప్త పిలుపులో భాగంగా బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎన్టీఆర్, కష్ణాజిల్లాల సమితుల ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు సోనా రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పోరాటాల ద్వారా నిలబెట్టుకోగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ విజయవాడ నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు, యూనియన్ నాయకులు సీహెచ్‌వీ రమణ, ఎల్.శివకుమార్ పాల్గొన్నారు.



పరిశ్రమల సమాచారాన్ని యాప్‌లో నమోదుకు చర్యలు

అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల పూర్తి సమాచారాన్ని ఎంఎస్‌ఎంఇ సర్వే అండ్ సపోర్ట్ మొబైల్ యాప్‌లో నమోదుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. కలెక్టరేట్ నుండి గురువారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాప్‌లో నమోదు చేయడం ద్వారా పని తీరును మెరుగుపరచి అభివద్ధిని వేగవంతం చేసి ప్రభుత్వం నుండి అందే ప్రోత్సహకాలు, రాయితీలు, విధివిధానాలు తెలుసుకొనేందుకు అవకాశం ఉంటుందన్నారు. వెంటనే క్షేత్రస్థాయిలో నమోదు ప్రారంభించి మార్చి 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎ. సుధాకర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

టిడిపి అసంతృప్తులకు వైసిపి గాలం

చెబుతున్నాయి.

వైసిపి గన్నవరం అభ్యర్థిగా ముద్దరబోయిన ?

వైసిపి అధిష్టానం ఐప్యాక్ సర్వేల ఆధారంగానే ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులను ప్రకటిస్తోంది. గన్నవరం మాజీ ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీకి సర్వే ఫలితాలు వ్యతిరేకంగా ఉన్నట్లు చర్చ జరుగుతోంది. తాజాగా ఈ సీటుకు మాజీ ఎంఎల్‌ఎ, ఇటీవలే టిడిపి నుండి వైసిపిలోకి వచ్చిన ముద్దరబోయిన పేరును అధిష్టానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. టిడిపి నూజివీడు ఇన్చార్జిగా దశాబ్ధకాలం పాటు పనిచేశారు. అయితే ఈసారి టిడిపి నూజివీడు అభ్యర్థిగా మాజీ మంత్రి, పెనమలూరు వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎ కొలుసు పార్థసారథిని ప్రకటించింది. దీంతో టిడిపి అధిష్టానం తనకు అన్యాయం చేసిందని ఆవేదన చెందిన ముద్దరబోయిన వైసిపిలో చేరారు. గన్నవరం అసెంబ్లీ స్థానం నుంచి గతంలో ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా గెలుపొందిన చరిత్ర ఉంది. ముద్దరబోయిన సామాజికవర్గం ఓట్లు ఈ నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో 50 వేలకుపైగా ఉన్నాయి. అ అంశాలను పరిగణలోకి తీసుకుని వైసిపి అధిష్టానం త్వరలోనే ముద్దరబోయినను గన్నవరం అభ్యర్థిగా ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వల్లభనేని వంశీమోహన్ పరిస్థితి గందరగోళంగా మారుతుంది.

టిడిపి పెనమలూరు అభ్యర్థిగా ఘట్టమనేని ఆదిశేషగిరిరావు కుమారుడు ?

ప్రస్తుతం టిడిపి పెనమలూరు ఇన్చార్జిగా మాజీ ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్ ఉన్నారు. టిడిపి-జనసేని కూటమి మొదటి జాబితాలో ఈ స్థానానికి అభ్యర్థిని ఇంకా ఖరారు చేయలేదు. ఈలోగా మైలవరం మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమాకు ఇక్కడ అవకాశం కల్పించేందుకు టిడిపి అధిష్టానం ఇటీవల సర్వే నిర్వహించినట్లు తెలిసింది. అయితే తాజాగా సినీనటుడు కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు కుమారుడు సాయిరాఘవ రత్నబాబు (బాబి)ని గానీ లేక ఆదిశేషగిరిరావును గానీ పెనమలూరు అభ్యర్థిగా పోటీ చేయించడానికి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

డిస్నీల్యాండ్ స్థలంలో కబేళా వద్దు...

పేర్కొన్నారు. నగరంలో 57 ఎకరాల డిస్నీలాండ్ స్థలం అందుబాటులో ఉన్నా దానిని బడా కంపెనీలకు కట్టబెట్టి పేదలకు సుదూరంగా స్థలాలు కేటాయించడం అన్యాయమన్నారు. అజిత్ సింగ్‌నగర్, వాంబే కాలనీ ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్‌గా మారుస్తున్నారని విమర్శించారు. గతంలో చెత్త డంపింగ్ చేశారని, వ్యర్థ పదార్థాల ప్లాంట్లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఇప్పటికైనా వచ్చే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ స్థలాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవాలని, పేదలకు రిజిస్ట్రేషన్ చేయాలని, ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5 లక్షలు సహాయం చేయాలని కోరారు. లేకపోతే డిస్నీల్యాండ్ స్థలాల్లో జెండాలు పాతుతామని, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హెచ్చరించారు. సెంట్రల్ నియోజకవర్గంలో సిపిఎం, కమ్యూనిస్టుల అభ్యర్థిని గెలిపిస్తే కబేళా ఏర్పాటును నిలిపివేపిస్తామని, పేదలకు డిస్నీల్యాండ్ స్థలాన్ని ఇళ్ల స్థలాలుగా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, సిపిఐ నగర నేత కేవీ.భాస్కరరావు, సిపిఎం నేతలు బి రమణరావు, కే దుర్గారావు, కె.సరోజ, ఎస్కే.పీర్ సాహెబ్, సిహెచ్ శ్రీనివాస్, ఏం.బాబురావు, వై.సుబ్బారావు, దేవి కుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : స్థానిక హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్‌లో విజయ ఢంకా మోగించారు. జాతీయస్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అసెస్మెంట్ ఎగ్జామ్ వివిధ కేటగిరీల్లో అత్యున్నతమైన ర్యాంకులు సాధించి, ఏ పోటీ పరీక్షల్లోనైనా తమకు ఎవరు సాటి రాలేరని మరోసారి రుజువు చేశారు. ఇటీవల కాలంలో నిర్వహించిన క్యాట్ లెవెల్ -2 ఎగ్జామ్స్ లో హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల నుండి మ్యాట్ లో 24 మంది, ప్యాట్ లో 29 మంది, చాట్ లో 29 మంది, విద్యార్థులు ర్యాంకులు సాధించి, మొత్తం 82 మంది విద్యార్థులు క్యాట్ లెవెల్-2 ఎగ్జామ్ లో ఎంపికయ్యారు. వీరిలో పి.రిషిసాయి రూ.2000 ,యన్.రష్మిత రూ.1000 ,వై.తారక రామ్ రూ.1000 ,డి.పవన్ రూ.1000 నగదు బహుమతులను గెలుచుకున్నారు. 47మంది మెరిట్ సర్టిఫికెట్‌లను, 45 మంది మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్ లను సాధించారు.ఎంపికయ్యిన విద్యార్థులను రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల అధ్యాప కులు పి.వెంకట కిషోర్ కుమార్, రిటైర్డ్ యం.ఇ.ఓ.కోటేశ్వరరావు,డా.బలరామ కృష్ణ,పాఠశాల ప్రిన్సిపాల్ వి.రాజేష్ అభినందించి, బహుమతులను అందించారు. ఇలాంటి విజయాలను మరెన్నో సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇన్చార్జి మురళీ కృష్ణ, ఏ.వో రమణ ,డీన్ రహీమ్, అకడమిక్ కో-ఆర్డినేటర్ ఉదయ భాస్కర్, ఎ.జి.యం. పార్థసారథి పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

టిడ్కో ఇళ్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గోసంగం నందు గల ఎపి టిడ్కో ఇళ్ళను రిజిస్ట్రేషన్ అయిన 450 మంది లబ్ధిదారులకు మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి(కిట్టు) ఆధ్వర్యంలో గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ,డిప్యూటీ మేయ ర్లు మడపాటి విజయలక్ష్మి,శీలం భారతి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షైక్ అచ్చాబ, ఎపి టిడ్కో డిఈ, ఎఈలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే పేదలకు మేలు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని, సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు స్పష్టం చేశారు. బుధవారం అవనిగడ్డ మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహించిన వాలంటీర్లకు సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాయన్నారు. కరోనా సందర్భంలో వారు చేసిన సేవలు ఎనలేనివని గుర్తు చేసుకున్నారు. అదే విధంగా అభివద్ధి గురించి మాట్లాడుతున్నారని గ్రామాల్లో సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం అభివద్ధి కాదా అది ప్రజలకు మేలు చేయడం లే దా అని ప్రశ్నించారు. అదేవిధంగా నాడు నేడు పేరుతో పాఠశాలలను అభివద్ధి చేయడం ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టడం బై జ్యూస్ ద్వారా డిజిటల్ క్లాసులు నిర్వహించడం విద్యార్థులకు ట్యా బులు అందజేసి అందజేసి ప్రపంచ స్థాయిలో పోటీపడేందుకు సిద్ధం చేస్తున్నారని, ఇదంతా అభివద్ధి కాక ఏమవుతుందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గుంటూరు ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ యువ నాయకులు సింహాద్రి వికాస్, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ పిఎసిఎస్ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు



వాలంటీర్లను సత్కరిస్తున్న ఎంఎల్ఎ

విద్యానికేతన్‌లో రెడ్ డే వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ విద్యానికేతన్ పాఠశాలలో రెడ్ కలర్ డే వేడుకలు ఉత్సాహభరితంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పి లంకమ్మ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఎర్ర రంగు దుస్తులతో పాటు ఎరుపు రంగులో ఉండే పళ్ళు, ఎరుపు రంగులో ఉండే అన్ని రకాల వస్తువులను కూరగాయల తో పాటు నర్సరీ నుండి రెండవ తరగతి వరకు ఉన్న క్యాంపస్ ను ఎరుపుమయం చేశారు. ఈ సందర్భంగా ఎరుపు రంగులో దొరికే ఆహార పదార్థాల విశిష్టతను విద్యార్థులకు కరస్పాండెంట్ లకం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎర్రటి ఆహార పదార్థాలు పండ్లు తినుబండారాలను సేకరించి రెడ్ కలర్ వేడుకలు ప్రదర్శించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అవనిగడ్డలోని విద్యానికేతన్ స్కూల్లో విద్యాబోధన చేయడమేగాక విద్యార్థులతో నత్యప్రదర్శనలు నిర్వహించడం సంతోషంగా ఉందని కరస్పాండెంట్ తెలిపారు. మానవులంతా సమానం అని నిరూపించే రక్తం రంగు ఎరుపు అన్న విషయాన్ని గుర్తు చేశారు. సష్టిలో ప్రతి జీవి రక్తం ఎర్రగానే ఉంటుంది అన్నారు. ఎరుపు రంగులో ఉండే పండ్లు కాయలు ఆహారంగా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని లంకం ప్రసాద్ చెప్పారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. గురువారం అవనిగడ్డ నాగాయలంక కోడూరు మోపిదేవి మండలాల కు చెందిన ఏపీటీఎఫ్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ పిఆర్సిలో మధ్యంతర భతి 30 శాతం తక్షణమే చెల్లించాలని, 11వ పిఆర్సి బకాయిలు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏలు విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని మొదలైన 8 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి సాంబశివరావు, యూనియన్ నాయకులు బిజీ భాస్కరరావు, ఎం శ్యాంప్రసాద్, సిహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

ప్రజాశక్తి - గుడివాడ : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కని దానిని కాపాడుకోవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ అన్నారు. గురువారం స్థానిక ఎన్‌జివో హాల్ సమీపంలో ఎఐటియుసి కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల నేతృత్వంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ విశాఖ పట్నం లోని విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ కాకుండా కార్మికులు ఉద్యమాలు నిర్వహిస్తామ న్నారు. జిల్లా ఎఐటియుసి కన్వీనర్ టి.తాతయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుమ్మ చిన్నకొండయ్య, చందోలు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మట్టిని తవ్వేస్తున్నారు

చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-పెడన : పిల్లి గుడ్డిదైతే ఎలుక ఎకసక్కేలు ఆడించందంగా అధికారుల పనితీరు తయారైంది. అక్రమార్కులు ఏకంగా దేవుని భూములను సైతం వదలడం లేదు. మట్టిని అమ్మి లక్షలాది రూపాయలు దోచేస్తున్న సంఘటన సాక్షాత్తు తాసిల్దార్ కార్యాలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో జరుగుతున్న సంబంధిత అధికారుల, సిబ్బంది చేతివటమే ఇందుకు నిదర్శనం అన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకితే పెడన నియోజకవర్గం పరిధిలోని కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామంలో రామ మందిరం ఉంది. ఈ ఆలయానికి ఆ గ్రామంలోని దాతలు కొందరు ధూప, దీప, నైవేద్యాల నిమిత్తం నీలిపూడి గ్రామ శివారు నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నుంచి సంగమూడి కి వెళ్లే దారిలో మూడున్నర ఎకరాలు భూమిని ఉదారంగా ఇచ్చారు. అయితే అప్పటినుంచి ఈ భూమిలో వ్యవసాయం చేసుకునేం దుకు రైతులకు కౌలుకి ఇచ్చేవారు. పంట కాలువకి ఆనుకుని ఉండడంతో ఖరీఫ్, ఆరుతండి పంటలైన మినుములకు అనువుగా ఉంది. అయితే ఈ భూమిపై ఒక బడా బాబు కన్నేసాడు. అంతే వెంటనే ఆలయ కమిటీ పెద్దలతో మంతనాలు జరిపి పంట పొలాన్ని చేపల చెరువుగా మార్చేందుకు సన్నద్ధం చేశారు. అంతేకాకుండా ఈ పొలంలోని దాదాపు 500 నుంచి 600 వరకు ట్రాక్టర్ ట్రక్కుల మట్టిని హైవే రోడ్లకు, గహ నిర్మాణ సముదాయాలకు మట్టిని అమ్ముతున్నారు. ఒక్కో ట్రక్కు రూ.700 నుంచి 750 వరకు అమ్ముతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అంటే చెరువు తవ్వడమే కాకుండా అందులోని మట్టిని అమ్మితేనే దాదాపు 40 లక్షలు సదరు గుత్తేదారుడు లబ్ధి పొందినట్లు తెలుస్తోంది. ఈ తతంగం గత వారం రోజులుగా సాగుతున్నప్పటికీ రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖ అధికారులు ఎవరు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలు తావిస్తోంది. గత నాలుగు రోజుల నుంచి రెండు ప్రోక్లైన్లు 10 నుంచి 15 ట్రాక్టర్లు రోజు ఈ రామమందిరానికి సంబంధించిన భూమిలో నుంచి మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్న పట్టించుకోవడం రెవెన్యూ అధికారుల పనితీరుకు అద్దం పడుతుంది. సదరు గుత్తేదారి నుంచి ఆ కార్యాలయానికి పెద్ద మొత్తంలో చేతులు తడిపారని నీలిపూడి, మునిపెడ గ్రామాల్లోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కత్తివెన్ను తాసిల్దారును వివరణ కోరగా తన ఇటీవలే బదిలీపై వచ్చానని ఆర్ఐను వివరణ కోరాలని చెప్పారు. దీంతో ఆర్ఐ కల్వకుంట్ల శివను వివరణ కోరగా రామాలయానికి చెందిన భూముల్లో తవ్వకాలను గత వారం రోజులు క్రితమే నిలుపుదల చేసేమని చెప్పారు.



తవ్వకాలు నిలిపి వేశామన్న రాములోరి భూమిలో మట్టిని తరలిస్తున్న దృశ్యం

వైసిపికి ఓటమి తప్పదు : యార్లగడ్డ

ప్రజాశక్తి-గన్నవరం : వైసిపి ఐదేళ్ల పాలనలో అభివద్ధి పరంగాను, పారిశ్రామిక పరంగాను పూర్తిగా నష్టపోయిన రాష్ట్రాన్ని పునర్నిర్మించి, అభివృద్ధి పథంలో నడిపించేందుకు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీలు ఎన్నికల పొత్తు పెట్టుకున్నాయని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు తేల్చి చెప్పారు. తాడేపల్లిగూడెంలో బుధవారం జరిగిన టిడిపి జనసేన జండా సభ సూపర్ హిట్ అయిందని, ఈ సభకు వచ్చిన జనాన్ని చూసి వైసిపి నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని గురువారం ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని నిర్ణయానికి వచ్చిన వైసీపీ నాయకులు టిడిపి-జనసేనల పై అవాకులు చవా కులు పేలుతున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతుతో, ప్రజల కోసం తమ రెండు పార్టీలు మద్దతు పెట్టుకున్నాయని ఆయన వివరించారు.

వికెఆర్‌లో ఫేర్వెల్ డే వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి గ్రామంలోని వేములపల్లి కోదండ రామయ్య కళాశాలలో బీకాం తృతీయ సంవత్సర విద్యార్థుల ఫేర్వెల్ డే వేడుకలు గురువారం ఉత్సాహం గాను ఉల్లాసంగానూ జరిగాయి. విద్యార్థులు డాన్సులతో అదర కొట్టారు. కామర్స్ విభాగం హెడ్ ముత్యాల జ్యోతి, అధ్యాపకులు పడమట రాంబాబు, వినీలా కృష్ణ పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ట

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: శ్రీఅన్నపూర్ణ సమేత విశ్వనాథస్వామి వారి దేవస్థానంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠమహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. దేవాలయ అభివద్ధిలో భాగంగా 5లక్షల వ్యయంతో బాపులపాడు మండలం మడిచర్ల, బిళ్లనపల్లిలోని అన్నపూర్ణదేవి, ధ్వజస్థంభ ప్రతిష్ఠ, చండీశ్వరి, నవగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలతో నిర్వహించిన పూజ లో గన్నవరం టీడీపీ-జనసేన అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. తదనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యార్లగడ్డకు స్వామి వారి శేషవస్త్రాన్ని, ప్రసాదాన్ని అం దజేసిన అర్చకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి, మండల టీడీపీ కార్యదర్శి పుటా సురేష్, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు, వడ్డిల్లి లక్ష్మి, తెలుగుయువత నాయకుడు పరుచూరి నరేష్, ఓగిరాల నాని, దేవినేని సత్యనారాయణ, చెరుకూరి హేమ సుందరరావు, మోటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో దుష్ప్రచారంపై ఖండన


ప్రజాశక్తి మోపిదేవి : తమపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం పద్ధతి కాదని మోపిదేవి మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లిన తమపై తెలుగుదేశం పార్టీ నేతలు దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని గ్రామ ప్రముఖులు తేళ్ళ బాబు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. మోపిదేవి పంచాయతీ పరిధిలోని బోడగుంట గ్రామంలో తేళ్ళ బాబుతో పాటు మరికొందరు, ఉత్తరపాలెం గ్రామంలో జరిగిన ఒక ప్రైవేటు కార్యక్రమానికి వెళ్లినట్లు వివరించారు. కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు తమతో చనువుగా మాట్లాడి ఫోటోలు తీసి, తాము అవనిగడ్డ ఎమ్మెల్యే టికెట్ బుద్ధ ప్రసాద్ కి ఇవ్వాలని చెప్పినట్లుగా రాజకీయం చేస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలసిమెలసి చనువుగా ఉండే సమయంలో సరదాగా తీసిన ఫోటోలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్న వారిని తేళ్ళ బాబు తప్పు పట్టారు. మండల బుద్ధ ప్రసాద్ కు సీటు కేటాయించాలని కోరుతూ, సంబంధిత ఫోటోలను ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ కొమ్ము వరప్రసాద్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ నేత ఒకరు తాను ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన సమయంలో ఫోటోలు తీసి రాజకీయం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుకు తమకు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బోడగుంట ప్రముఖులు కొమ్ము లాబాను తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల ధర్నాలు

ప్రజాశక్తి-నందిగామ: ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఆదుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. నందిగామ పట్టణంలోని గాంధీ సెంటల్లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ


నందిగామలో...

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలని, 1214 మెమోను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ ఖాసిం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి గోపి నాయక్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు దేవుళ్ల వెంకటేశ్వరరావు, షేక్ గౌస్, కార్మికులు శ్రీనివాసరావు, కాంతారావు, వెంకయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకు గురువారం సిఐటియు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సక్రమంగా పని చేయడంలేదని, సంక్షేమ బోర్డులో వందల కోట్ల రూపాయల నిధులు ఉన్నా భవన నిర్మాణ కార్మికులకు ఒక్క సంక్షేమ పథకమూ అమలు


జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే ఉదయభానుకు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

కావడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తూ మెమోలు జారీ చేయడం శోచనీయమన్నారు. మెమో 1214ను వెంటనే రద్దు చేసి భవన నిర్మాణ కార్మికులకు మునుపటిలా సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. దారి మళ్లించిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల కార్యదర్శులు షేక్ గౌస్‌మియా, బి.రాము, డి.నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్.రామనాథం, ఓర్సు అంకుల్ తదితరులు పాల్గొన్నారు.


అవుట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న నేహాశెట్టి

'రాన్' అవుట్‌లెట్ ప్రారంభం

సినీ నటి నేహాశెట్టి సందడి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఫ్యాషన్ ప్రియుల మనసు దోచే 'రాన్' అవుట్ లెట్‌ను బెంజ్ సర్కిల్ దగ్గరలోని విఎస్ఎన్ మాల్లో సినీ నటి నేహా శెట్టి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నేహా శెట్టి మాట్లాడుతూ ఫ్యాషన్ అంటే ఇష్టపడే వారికి ఇది సరైన ఎంపిక అవుతుందన్నారు. యుఎస్‌పిఎల్ సహ వ్యవస్థాపకుడు, సీవోవో విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ రాన్ దేశంలో 75 ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్లెట్లను కలిగి ఉందన్నారు. ఈ స్టోర్లో అధునాతన టీ-షర్టులు, షర్టులు, జీన్స్, స్లిమ్-ఫిట్ ప్యాంటులు, కార్గోలు, క్యాజువల్ జాకెట్లు, క్యాజువల్, సెమీ ఫార్మల్ గల 250 పైగా డిజైన్లు ఉన్నాయన్నారు. వీటి ధర రూ.999 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. విజయవాడలోని కొత్త స్టోర్ యువతను ఆకట్టుకోనుందన్నారు. రాన్ తన మొదటి ప్రత్యేక అవుట్లెట్‌ను 2016లో హైదరాబాద్లో ప్రారంభించినట్లు తెలిపారు.

'బిసిల సమావేశాన్ని జయప్రదం చేయండి'

ప్రజాశక్తి-మైలవరం: ఈ నెల 2న విజయవాడలో జరిగే బీసీల ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈతాకుల జగదీష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమావేశంలో 139 బీసీ కులాలకు సంబంధించిన వారు పాల్గొంటారని, బీసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు.

ఫిన్వెస్కో హోల్డింగ్స్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఫిన్వెస్కో హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నూతన ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేసింది. గురునానక్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ కార్యాలయాన్ని ఎన్ఆర్ఐ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ డాక్టర్ రావి వెంకటరావు, హ్యాపీ రిసార్ట్స్ అండ్ రిక్రియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అంబటి మధు మోహన్‌కృష్ణ ప్రారంభించారు. ప్రముఖ వ్యాపారవేత్త అర్వపల్లి యుగంధర్, ఆడిటర్ చిట్టా వెంకట కృష్ణకిషోర్, ఫిన్వెస్కో హోల్డింగ్స్ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర, డైరెక్టర్ లింగమనేని రత్నాకర్, ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రాకేష్ అలమంద, ఇండియన్ బ్యాంక్ విశ్రాంత డిజి వివి రమణారావు, శ్రీకర మార్క్స్ లిమిటెడ్ వైస్ చైర్మెన్ సాంబశివరావు, కూరపాటి సాంబశివరాజు, సిహెచ్ అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జక్కంపూడి రవీంద్ర మాట్లాడుతూ సూక్ష్మ, మధ్యతరగతి వ్యాపారస్తులకు రుణాలను అందించాలనే లక్ష్యంతో తమ కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో శాఖలను విస్తరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిన్వెస్కో క్యాపిటల్ డైరెక్టర్ రాకేష్ ఆలమంద, ఫిన్వెస్కో క్యాపిటల్ ఇండియా లోన్స్ డిపార్ట్మెంట్ హెడ్ కావూరి రామారావు పాల్గొన్నారు.



ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత ఆనందరావుకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ: స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యుఎఫ్) సీనియర్ సభ్యులు, పిఎన్ బస్‌స్టేషన్‌లో బుకింగ్ క్లర్క్ (కండెక్టర్)గా పని చేస్తున్న కె ఆనందరావు ఉద్యోగ విరమణ కార్యక్రమం గురువారం బస్‌స్టేషన్‌లో ఘనంగా జరిగింది. ఆర్టీసి అధికారులు, యూనియన్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందరావును ఘనంగా సత్కరించారు. తొలుత బస్‌స్టేషన్‌లో తీర్మార్ బ్యాండ్ మేళాతో పెద్ద ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఎన్‌బిఎస్ డిప్యూటీ సిటిఎం బషీర్ అహ్మద్, ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానీబాషా, రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె గంగాధర్, ఎపిఆర్‌పిఎ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ శాస్త్రి, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు పి మురహరి, కృష్ణాజిల్లా రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బిడిఆర్ రెడ్డి, టిసిఎస్ మనేజింగ్ కమిటీ సభ్యులు టిపిఆర్ దొర, ఫెడరేషన్ నాయకులు ప్రసాద్,



మాట్లాడుతున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నేతలు

భాస్కరరావు, ఇతర ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందరావుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆనందరావు అటు ఉద్యోగంలో... ఇటు ఫెడరేషన్ అభివృద్ధిలో ఎంతో చురుగ్గా పని చేశారని అధికారులు, యూనియన్ నేతలు పేర్కొన్నారు.

సోనీ ఆల్ఫా 9.2 కెమెరా ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

మొట్ట మొదటిసారిగా ఫుల్ ఫ్రేమ్ గ్లోబల్ షట్టర్ ఇమేజ్ సెన్సార్‌తో కూడిన సరికొత్త ఆల్ఫా 9.3 కెమెరాను సోనీ ఇండియా పరిచయం చేస్తుందని సోనీ మార్కెటింగ్ హెడ్ ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోన సోనీ షోరూమ్ నందు నూతన కెమెరాల పరిచయ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకట్టుకునే విధంగా రూపొందించిన కెమేరా బ్లాక్ అవుట్ లేకుండా 120 ఎస్?పి.ఎస్ వరకు స్పీడ్‌తో షుట్ చేయడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ఇప్పటి వరకు సోనీ యొక్క అత్యంత అధునాతన ఎ.ఎఫ్ సిస్టమ్‌తో వినూత్న సెన్సార్‌ను కలపడం ద్వారా మంచి నాణ్యతగా కెమేరాను తీసుకోవచ్చుని తెలిపారు. సెకనుకు 120 సార్లు ఎఎఫ్ లేదా ఏఈ ఫోకస్ కాలిక్యులేషన్‌తో ఆటో ఫోకస్‌గా పనిచేస్తుందన్నారు. ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామిగా ఉన్న సోనీ యువతను ఆకట్టుకునే విధంగా నూతన ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువస్తుందని తెలిపారు.




'నారాయణ'లో సైన్స్ డే వేడుకలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: కానూరులోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్లో గురువారం సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సైన్స్ ఎక్స్‌పోలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా భౌతిక శాస్త్రవేత్త చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఎక్స్‌పోకు చూపిస్తున్న ఆసక్తి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం మురళీకిషోర్, కోఆర్డినేటర్ ముల్తారెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్, ఎకడమిక్ డీన్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి ఎంటర్‌ప్రైజెస్ అధినేత

సత్యనారాయణ ఇకలేరు

పలువురు సంతాపం



ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నవన్‌టౌన్ తారాపేటలో గోదావరి ఎంటర్‌ప్రైజెస్ అధినేత సోంపల్లి సత్యనారాయణ (78) అనారోగ్యంతో బుధవారం సాయంత్రం మృతిచెందారు. ఆయన కుటుంబ సభ్యులు వారధి సమీపంలోని సిఎస్ఆర్ కళ్యాణ మండపం దగ్గర ఉన్న అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నారు. భార్య సత్యవతి గతంలోనే మరణించారు. సత్యనారాయణ విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మెంబర్‌గా, సిపిఎం అభిమానిగా ఉంటూ తోడ్పాటునందించారు. వ్యవసాయ పంప్ సెంట్స్, ఇతర పరికరాల వ్యాపారంలో సుదీర్ఘ అనుభవం ఉంది. అటు కార్మికుల పట్ల, ఇటు రైతుల పట్ల ఎంతో సన్నిహితంగా, అప్యాయతగా సత్యనారాయణ మెలుగుతుండేవారు. సత్యనారాయణ సొంతూరు తూర్పుగోదావరి జిల్లా రాజోలు. ఆయన తల్లిదండ్రులు విజయవాడకు రావడంతో సత్యనారాయణ స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఓల్డ్ పియుసి చేశారు. తొలుత పంప్ సెట్స్ వ్యాపారి కెఎల్ఎన్ ప్రసాద్ వద్ద సత్యనారాయణ చేరి వ్యాపార మెళుకువలు తెలుసుకున్నారు. ఆ తరువాత సత్యనారాయణతో పాటు ఎం నరసింహారావు, కె రామారావు ముగ్గురు పాట్నర్స్‌గా రామకృష్ణ ఇంజినీరింగ్ కంపెనీని విజయవాడ తారాపేటలో సొంతంగా ప్రారంభించారు. కొంత కాలం తరువాత విడిగా


నివాళులర్పిస్తున్న మురళీకృష్ణ, అచ్యుతరావు, సత్యబాబు

అదే ఏరియాలో గోదావరి ఎంటర్‌ప్రైజెస్ సంస్థను సత్యనారాయణ ప్రారంభించి సుదీర్ఘకాలం వ్యాపార రంగంలో రాణించారు. సత్యనారాయణ కుమారుడు ఆస్ట్రేలియాలో వ్యాపారి. ఇద్దరు అల్లుళ్లు గోదావరి ఎంటర్‌ప్రైజెస్ సంస్థలోనే ఉండి వ్యాపారం చూస్తుండగా, మూడో అల్లుడు విశాఖపట్నంలో వెటర్నరీ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. సత్యనారాయణ మృతికి సిపిఎం కార్పొరేటర్ బోయి సత్యబాబు, ఎంబివికె బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, ప్రజాశక్తి దినపత్రిక చీఫ్ జనరల్ మేనేజర్ (సిజిఎం) వై.అచ్యుతరావు, గోదావరి ఎంటర్‌ప్రైజెస్ సంస్థలోని ఉద్యోగులు, కార్మికులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ పాలకవర్గం సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.